అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య

కాజీపేట బాపూజీనగర్‌లో అంబేద్కర్ వర్ధంతిలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నార్లగిరి రమేశ్

రాయపర్తి: రాయపర్తిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దళిత నాయకులు

హసన్‌పర్తి: దేవన్నపేటలో అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలి

- **వర్ధంతి కార్యక్రమాల్లో వక్తలు**
- **జిల్లా వ్యాప్తంగా ఘన నివాళి**

హనుమకొండ, నవంబర్ 6: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి బుధవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని వక్తలు అన్నారు. హనుమకొండ సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి ప్రిన్సిపాల్ బన్నఅయిలయ్య పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ కర్ణాకర్‌రావు, శ్రీధర్, పుల్లా రమేశ్, శ్రీదేవి, శేషు, చారి, స్వామి పాల్గొన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పంచశీల జెండా ఆవిష్కరించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్య దర్శి తరాల సందీప్, బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ జే వెంకటస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాజీపేట పట్టణంలో..

కాజీపేట: కాజీపేట 47వ డివిజన్ బాపూజీ నగర్ సిద్దు టెంట్‌హౌస్ సమీపంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్, బాపూజీనగర్‌లో అరుంధతి మాదిగ సంఘం అధ్యక్షుడు సిలువేరు విజయ్‌భాస్కర్, బాపూజీనగర్ పోచమ్మగుడి ఆవరణలో తేజోమయి మాల కుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బండి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. పట్టణ తేజోమయి కుల సంఘం అధ్యక్షుడు మర్యాల కృష్ణ, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నార్లగిరి రమేశ్ ముఖ్య అతిథులుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీఆర్ఎస్ నాయకులు శిరుమల్ల దశరథం, ఎండీ అష్టల్, హుస్సేన్, తండమల్ల వేణు, సిరిపాక కుమార్, శంకర్, విజయ్, శరత్, శ్రీకాంత్, సునంద్, వీరస్వామి, కరుణ్, మధు, విజయ, ఎల

మడికొండలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఏసీపీ డేవిడ్‌రాజు

వర్ధన్నపేట: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

గందుల మాలతి, మాల కుల సంఘం నాయకులు సీహెచ్ కొమ్మాలు, కొండ్ర నర్సింగరావు, రేవతి వేణు, రాజమౌళి, రాంచందర్, నీరటి సాయిరాజ్, యాదగిరి, నర్సింగరావు, కుమారస్వామి, రాజ్‌కుమార్, రాజేశ్, ప్రవీణ్, శ్రీకాంత్, రాజేందర్, అరుంధతి మాదిగ కుల సంఘం నాయకులు భూషపాక శ్రీనివాస్, మహేశ్వరరావు, వెంకటేశ్వర్లు, అన్వేష్, శేఖర్, జానకిరాం, ప్రసాద్, సుదర్శన్, శివకుమార్ పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో..

వర్ధన్నపేట: మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ ఆంగోతు అరుణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతోపాటు అంబేద్కర్ సంఘం నాయకులు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ కమిషనర్ జోనా, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి: అంబేద్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎస్సై రాజుకుమార్

పర్వతగిరి: వడ్లకొండలో నివాళి అర్పిస్తున్న మాజీ ఎంపీపీ రంగయ్య

హసన్‌పర్తిలో..

హసన్‌పర్తి: మండలంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చుంచు రాజేందర్, పంజాల భూపాల్ గౌడ్, చుంచు విజేందర్, చుంచు రవి, సందెల రవిందర్, నరేశ్, అశోక్, సాంబయ్య పాల్గొన్నారు.

రాయపర్తిలో..

రాయపర్తి: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, చందునాయక్, సంఘాల ప్రతినిధులు బూరుగు నవీన్‌గౌడ్, అయిత మల్లేశ్, లక్ష్మణ్, గారె సందీప్‌కుమార్, వేల్పుల వెంకటసాయిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ సేవలను కొనియాడారు.

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి: మండల కేంద్రంలో పలు సంఘాలు అంబేద్కర్ వర్ధంతి నిర్వహించాయి. ఎల్కతుర్తిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సై గోదారి రాజుకుమార్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గొర్రె మహేందర్, మేకల చేరాలు, ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, సుకినె సంతాజీ, సాతూరి చంద్రమౌళి, రేణికుంట్ల సాంబయ్య, ఆనంద్, ఆర్యరాజ్, పాక రమేశ్, శ్రీకాంత్, శనిగరపు వెంకటేశ్, ఎర్రోళ్ల సురేశ్, మేకల బాబురావు, శనిగరపు రాజుకుమార్, అంబాల జగన్, ఎర్రోళ్ల చైతన్య, మండ సుమన్, గొడిశాల నరేశ్, మధు, బోయాజ్, దాట్ల అరుణ్, తూముల రాజుకుమార్ పాల్గొన్నారు.

పర్వతగిరిలో..

పర్వతగిరి: అంబేద్కర్ వర్ధంతి బుధవారం మండల వ్యాప్తంగా నిర్వహించారు. వడ్లకొండలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య పూలమాల వేసి నివాళులు అర్పించారు. బాలె రాజు, చింతకాయల సాయిలు, కొంగ ప్రకాశ్, వల్లందాసు కుమార్, వడ్లకొండ అంబేద్కర్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చిన్న రంగయ్య, విజయ్, చెడుపాక సాంబరాజు, కొమురయ్య, స్వామి, రామచందర్, రవి, రాజు పాల్గొన్నారు.

వేలేరులో..

వేలేరు: స్థానిక అంబేద్కర్ విగ్రహానికి వేలేరు సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కాయిత మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. పీచరలో ఎంపీటీసీ జల్తారు సంపత్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళుర్పించారు. ఉప సర్పంచ్ సద్దాంహుస్సేన్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షుడు కొడూరి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొయ్యడ అశోక్, ప్రధాన కార్యదర్శి గడమల్ల మొగిళి, అంబేద్కర్ కమిటీ అధ్యక్షుడు మునిగడప సంపత్ పాల్గొన్నారు.

ఐనవోలులో..

ఐనవోలు: స్థానిక ఎంపీపీఎస్‌లో అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించారు. ఉపాధ్యాయులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు హర్షుడు, శ్రీనివాస్‌రెడ్డి, మధుకర్, మహేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, సారయ్య, భవన్ పాల్గొన్నారు.

భీమదేవరపల్లిలో..

భీమదేవరపల్లి: మండలంలో దళిత సంఘాల నాయకులు బుధవారం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత సంఘాల నాయకులు డ్యాగల సారయ్య, అదరి రవి, కొల్గూరి రాజు, కండె సుధాకర్ పాల్గొన్నారు.

కేయూలో..

హనుమకొండ చౌరస్తా: కాకతీయ విశ్వవిద్యాలయ ఎస్సీ, ఎస్టీ సెల్ సంచాలకులు డాక్టర్ కే.సదాశివ అధ్యక్షతన బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో కేయూ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యతోనే సామాజిక అభివృద్ధి జరుగుతుందన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్ రావు పాల్గొన్నారు. అంతకుముందు దూరవిద్య ప్రాంగణంలోని అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్, పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మడికొండలో..

మడికొండ: స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కాజీపేట ఏసీపీ డేవిడ్‌రాజు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన మాట్లాడారు. ఇన్‌స్పెక్టర్ గుజ్జెటి వేణు, సంఘం అధ్యక్షుడు ఎడబోయిన ప్రభాకర్, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మల్లారెడ్డి, సంఘం ప్రధాన కార్యదర్శి జవ్వాజి కిషన్, కమిటీ సభ్యులు రొడ్డ దయాకర్, జిట్ట అనిల్, కాగితాల శంకర్, కుమార్, నెలకంటి వెంకట్, యూత్ అధ్యక్షుడు అంకుసు రాజకుమార్, ఉపాధ్యక్షుడు కిషన్, కట్ట వెంకటరమణ, నర్సయ్య, పద్మారావు, రమేశ్, విమల, మంజుల, శరత్, నవీన్, ప్రణీత్, రసజ్ఞ, సది, మహేందర్, మెడికల్ ఆఫీసర్ అర్పిత పాల్గొన్నారు.

వేలేరు : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సర్పంచ్ కాయిత మాధవరెడ్డి

టీఎస్ఎన్పీడీసీఎల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పిస్తున్న ఉద్యోగులు

ఐనవోలు: అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఉపాధ్యాయులు

భీమదేవరపల్లి: కొత్తపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న గ్రామస్తులు

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి సన్మానం

రాయపర్తి, డిసెంబర్ 6: పాలకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన మామిడాల యశస్వినీరెడ్డిని బుధవారం మండలంలోని మైలారానికి చెందిన ఎస్ఆర్ఆర్ ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మిత్రబృందం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేతోపాటు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎన్ఆర్ఐ హనుమాండ్ల ఝాన్సీలక్ష్మి– డాక్టర్ రాజేందర్‌రెడ్డి దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్‌రెడ్డి మిత్రులు కాకిరాల హరిప్రసాద్, అశోక్‌కుమార్ ఉన్నారు.

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని సన్మానిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి, మిత్రులు

సాహిత్యంలో సామాజికత అవశ్యం

కేయూ వీసీ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 6: సాహిత్యంలో సామాజికత అవశ్యమని కాకతీయ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్ అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ తెలుగు విభాగం హైదరాబాద్ విశ్వజన కళా మండలి ఆధ్వర్యంలో తెలుగు విభాగ సెమినార్ హాల్‌లో, విభాగాధిపతి ప్రొఫెసర్ బన్న అయిలయ్య అధ్యక్షతన ఒక్కరోజు సదస్సు 'డాక్టర్ మాస్టర్‌జీ సాహిత్యం – సామాజికత'పై నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసీ మాట్లాడుతూ సాహిత్యంలోని పాత్రలు సజీవమైనవని, విద్యార్థి తాత్కాలిక ప్రయోజనాలకు లోను కావద్దని, అందరినీ సమదృష్టితో చూడాలన్నారు. గుణాత్మక విద్య, వంద శాతం అక్షరాస్యత అవసరమన్నారు. గంగాదరి శ్రీరాములు (మాస్టర్‌జీ), నిజామాబాద్, తెలంగాణా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ గుండెడప్పు కనకయ్య, హైదరాబాద్, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ప్రొఫెసర్ జీవీ రత్నాకర్ పాల్గొన్నారు. మాస్టర్‌జీ వారి విశ్వజన కళామండలి బులెటిన్‌ను ప్రొఫెసర్ జీవీ రత్నాకర్ అనువాద పుస్తకం 'మాతా దీన్'ను అతిథులు ఆవిష్కరించారు.

మాట్లాడుతున్న కేయూ వీసీ తాటికొండ రమేశ్